ఒక చరిత్ర సృష్టించబోతుందని టీజీటీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు, తెలంగాణ గ్రామ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వి. బిక్షం మాట్లాడుతూ.. తమ సంఘం బలోపేతం కావడానికి ప్రతీ ఒక్కరం కృషి చేద్దామన్నారు. లచ్చిరెడ్డిగారి నాయకత్వంలో ఉద్యోగుల హక్కుల సాధనకు కృషిచేద్దామన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగుల జీతాలు 1 నుండి 20వ తేదీలోగా ఎప్పుడు వచ్చేదీ ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు వస్తున్నాయని ఆయన తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ..మూడు దశాబ్దాలకు పైగా రెవెన్యూ విధులు నిర్వహిస్తూ వస్తున్న పూర్వ వీఆర్వోలకు ఇంకా పరిక్ష ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు వివరించామనీ, కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విజయవంతం కావాలంటే గ్రామ రెవెన్యూ అధికారులను రెవెన్యూలో విలీనం చేయాల్సిందేననని డిమాండ్ చేశారు. రెవెన్యూ వ్యవస్థలో అపార అనుభవం ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులను భేషరతుగా రెవెన్యూ వ్యవస్థలోకి తీసుకోవాలని అన్నారు. టీజీటీఏ భద్రాద్రిజిల్లా నూతన అధ్యక్షులు, ఇల్లందు తహసీల్దారు కోట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుమ్ముగూడెం తహసీల్దారు ఆశోక్ కుమార్, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదావత్ భద్రూ, గుండు రాజులు, పలువురు మహిళా ఉద్యోగుల ప్రతినిధులు ప్రసంగించారు.



**ఏకగ్రీవంగా అడహక్ కమిటీలు...**

గురువారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలో జరిగిన జరిగిన టీజీటీఏ, టీజీఆర్ఎస్ఏ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర బాధ్యులు ఎస్ రాములు, వి.బిక్షం సమక్షంలో నూతన అడహక్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పలువురు మహిళా ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ ఈ కమిటీలు ప్రకటించారు. ప్రధానంగా టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులగా భద్రాచలం తహసీల్దార్ టి.శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికై రాష్ట్ర బాడీకి ఎంపికయ్యారు. ఇక టీజీటీఏ భద్రాద్రి టీజీటీఏ జిల్లా అధ్యక్షులుగా ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా దుమ్ముగూడెం మండల తహసీల్దార్ ఆశోక్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెండ్లుగా గుండాల తహసీల్దార్ ఇమ్మానుయేల్, బూర్గంపాడు తహసీల్దార్ ముజాహిద్, వైస్ ప్రెసిడెంట్‌గా గన్యానాయక్, కే.రాజ-రావు, టేకులపల్లి తహసీల్దారు నాగభవాని, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్, దమ్మపేట తహసీల్దార్ టి.నరేష్, జాయింట్ సెక్రెటరీలుగా చంద్రుగొండ తహసీల్దార్ సంధ్యారాణి, ట్రెజరర్‌గా మణుగూరు తహసీల్దారు వి.రాఘవరెడ్డి, టీజీటీఏ అడ్వయిజరీ బోర్డు సభ్యులుగా చుంచుపల్లి తహసీల్దార్ పానెం కృష్ణ, చర్ల తహసీల్దార్ టి.శ్రీనివాస్, ఈసీ సభ్యులుగా ఆళ్లపల్లి తహసీల్దారు టి.శంకుంతల, జూలూరుపాడు తహసీల్దార్ టి.స్వాతి బింధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీజీఆర్ఎస్ భద్రాద్రిజిల్లా అధ్యక్షులుగా బాదావత్ భద్రు, కార్యదర్శిగా గుండు రాజులు, ట్రెజరర్‌గా ఆప్కా రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి.లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్‌గా కొల్లూరి వెంకటేశ్వర్లు, పి.కృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా కారం బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా బి.సుమతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.సమ్మయ్య, ఈసీ సభ్యులుగా తారాచందు, తదితరులను ఏకగ్రీవరంగా ఎన్నుకున్నారు.





